ఎస్.కోట మండలం మూలబొడ్డవర వద్ద అల్యూమిన బాక్సైట్ శుద్ధి కర్మాగారానికి 18ఏళ్ల క్రితం ప్రభుత్వం సేకరించిన భూములను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి తమ్మినేని తదితరులు శుక్రవారం పరిశీలించారు. అనంతరం నిర్వాసిత గ్రామాల్లో పర్యటించి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ; సదస్సుకు హాజరైన రైతులు, నాయకులు

కాలువ అలైన్‌మెంట్ మార్చాల్సిందే

- సుజల స్రవంతి సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి విఎస్‌ఆర్
- సమస్య పరిష్కారమయ్యే వరకు కలిసి వస్తామన్న మాజీ ఎమ్మెల్యేలు
- మండలిలో చర్చిస్తామన్న ఎమ్మెల్సీ రఘురాజు
- సదస్సుకు తరలి వచ్చిన రైతులు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కాలువ డిజైన్ మార్పు చేయాల్సిందేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. సమస్య పరిష్కారమయ్యే వరకు రైతులతో కలిసి పోరాడతామని టిడిపికి చెందిన గజపతినగరం, ఎస్.కోట మాజీ ఎమ్మెల్యేలు కెఎ.నాయుడు, కోళ్ల లలిత కుమారి చెప్పారు. త్వరలో జరగనున్న శాసన మండలి సమావేశంలో చర్చించడంతోపాటు అవసరమైతే సిఎంను కలిసి సమస్యను విన్నవిస్తానని వైసిపికి చెందిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు హామీ ఇచ్చారు. సుజల స్రవంతి కాలువ డిజైన్ మార్పుచేసి, ప్రత్యామ్నాయ మార్గాన్ని అన్వేషించాలని డిమాండ్ చేస్తూ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కాలువ భూ నిర్వాసిత పోరాట కమిటీ (ఎపి రైతు సంఘం) ఆధ్వర్యాన తాటిపూడి జలాశయం వద్ద సదస్సు నిర్వహించారు. పోరాట కమిటీ కన్వీనర్ చల్లా జగన్ అధ్యక్షతన జరిగిన సదస్సుకు ఎస్.కోట, గజపతి నగరం నియోజకవర్గాలకు చెందిన వందలాది మంది రైతులు తరలివచ్చారు. కాలువ నిర్మాణం విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ఏకపక్ష వైఖరిని మూకుమ్మడిగా అడ్డుకోవాలని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తొలుత శ్రీనివాస రావు మాట్లా డుతూ కాంట్రా క్టర్ల ప్రయోజ నాలు, కమీషన్ల కక్కుర్తి కోసమే సుజల స్రవంతి కాలువ అలైన్ మెంట్ ఇష్టా రాజ్యం గా రూపొందించారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు అన్ని ప్రాజెక్టుల వద్ద ఇటువంటి వైఖరి ప్రదర్శించడం వల్ల వర్షపునీటికి కొట్టుకుపోవడం లేదా ముంపు సమస్య ఉత్పన్నం కావడం వంటివి చూస్తున్నామన్నారు. ప్రస్తుతం సుజల స్రవంతి కాలువ అలైన్‌మెంట్ మార్పుచేయకపోతే ఇక్కడ కూడా అదే పరిస్థితి ఎదురౌతుందన్నారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ మాట్లాడుతూ సమస్యను సాగునీటి పారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పుడు సానుకూలంగా స్పందించినప్పటికీ, ఆచరణలో ప్రత్యామ్నాయ మార్గం అన్వేషించలేదన్నారు. గ్రామసభల్లో రైతులు తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ, దాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ముందుకు సాగడం సరికాదని అన్నారు. మొండిగా ముందుకు సాగితే ప్రతిఘటించేందుకు రైతులంతా సిద్ధం కావాలన్నారు. ఎపి రైతు సంఘం నిర్వాసితుల తరపున పోరాడేందుకు సిద్ధంగా ఉందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ ఓవైపు ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉందంటూనే మరోవైపు ప్రాజెక్టు పేరిట దుర్వినియోగానికి సిద్ధమౌతోందని విమర్శించారు.

ఎమ్మెల్సీ రఘురాజు

మాజీ ఎమ్మెల్యే లలితకుమారి

ప్రభుత్వానికి రైతులపై ప్రేమ ఉంటే చిన్నచిన్న సాగునీటి వనరులను వినియోగంలోకి తెచ్చేందుకు జిల్లాకు రూ.30వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. గజపతినగరం మాజీ ఎమ్మెల్యే కెఎ నాయుడు మాట్లాడుతూ ప్రపంచంలో ఏదేశంలోనూ లిఫ్ట్ ఇరిగేషన్లు విజయవంతం కాలేదని, సుజల స్రవంతి విషయంలో ఇదే జరగబోతుందని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే ఎగువ ప్రాంతం నుంచి కాలువ ఏర్పాటు చేయాలని, తద్వారా శాశ్వత ప్రాతిపదికన సాగునీరు అందించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. రైతులను దివాలా తీయించి, కాలువలు నిర్మించడం వల్ల ఉపయోగం లేదన్నారు. ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ న్యాయం కోసం పోరాడుతున్న రైతులపై బెదిరింపులకు పాల్పడడం ప్రభుత్వానికి, అధికార పార్టీ నాయకులకు తగదన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించలేదని, ఎన్నో రూపాల్లో భారం మోపిందని అన్నారు. ఎమ్మెల్సీ రఘు రాజు మాట్లా డుతూ రైతులను ఒప్పించి భూము లు తీసు కోవాలి తప్ప, నొప్పించి తీసు కోవడం ఎవరికైనా తగద న్నారు. 'అలైన్ మెంట్ తయారు చేసిన ఇంజి నీర్లకు బహుశా భూముల విలువ, భూము లతో రైతులకు ఉన్న అను బంధం గురించి తెలీదేమో' అని విమర్శిం చారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుద్ధరాజు రాంబాబు మాట్లాడుతూ అలైన్‌మెంట్ మార్పుచేసే వరకు రైతులకు అండగా నిలబడి పోరాడతామని, వెంటనే ప్రభుత్వం దీనిపై స్పందించకపోతే రైతు లను మరింత గా కదిలించి భవిష్యత్తు కార్యా చరణ రూపొంది స్తామని హెచ్చ రించారు. కార్య క్రమం లో అనకాపల్లి జిల్లా రైతు సంఘం నాయకులు గండి నాయని బాబు, తాటి పూడి ఆయుకట్టు పోరాట కమిటీ నాయకులు రాయవరపు సత్యం, లోకపు ఆది నారాయణ మూర్తి, పలువురు తాజా, మాజీ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, బొండపల్లి మాజీ జెడ్‌పిటిసి సభ్యులు బి.బాలాజీ పాల్గొన్నారు.

రైతు సంఘం నాయకులు రాంబాబు

సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని

మాజీ ఎమ్మెల్యేకెఎ నాయుడు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

జిల్లాలో రెండు ఇండస్ట్రియల్ క్లస్టర్లు

యూనిట్ల స్థాపనపై దృష్టి పెట్టండి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయనగరం

ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా వివిధ పారిశ్రామిక యూనిట్ల స్థాపనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగింది. జిల్లాలో కొత్త పరిశ్రమలు, పారిశ్రామిక వాడల స్థాపన విస్తరణకు ఉన్న అవకాశాలను, భూముల కేటాయింపు, రాయితీల విడుదల తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో రెండు ఇండస్ట్రియల్ క్లస్టర్ల ఏర్పాటుకు పనులు వేగవంతం చేయాలన్నారు. మెరకముడిదాం మండలం గర్భాం వద్ద సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ ప్లాంట్స్, భీమాలి వద్ద మామిడి తాండ్ర తయారీ క్లస్టర్‌లను ఏర్పాటు చేయడానికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వివిధ పథకాల కింద ఇప్పటివరకు అనుమతులు మంజూరు చేసిన యూనిట్లను వెంటనే ప్రారంభించేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు డిఐసి, కెవిఐసి, కెవిఐబిల ద్వారా సుమారు 1152 యూనిట్లను మంజూరు చేశామని,వీటిలో ఇప్పటివరకు 681 యూనిట్లు ఏర్పాటు అయ్యాయని చెప్పారు. మిగిలిన వాటిని స్థాపించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిశ్రమలు, ఎపిఐఐసి ఆధ్వర్యంలో పారిశ్రామిక వాడల స్థాపనకు పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడానికి తగిన చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు. వివిధ పరిశ్రమలకు భూముల కేటాయింపులు, భూముల స్థితిలో మార్పులు, అభివృద్ధి, ఎంఎస్ఎంఇ సంమృద్ధి సర్వే, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, వివిధ పరిశ్రమల విస్తరణ తదితర అంశాలపై చర్చించారు. భూ సంబంధిత అంశాలపై దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒను ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ ఆర్.పాపారావు, డిడి నాగేశ్వరరావు, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ మురళీమోహన్, వ్యవసాయశాఖ జెడి తారకరామారావు, ఉద్యానశాఖ డిడి జమదగ్ని, మత్స్యశాఖ డిడి నిర్మలాకుమారి, డిపిఒ శ్రీధర్‌రాజా, ఎల్‌డిఎం శ్రీనివాసరావు, ఆర్‌డిఒ ఎంవి సూర్యకళ, వివిధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు, పరిశ్రమల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో నీరజకు కాంస్య పతకం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

స్థానిక తోట పాలెంలో గల సత్య డిగ్రీ కళాశాలలో చదువుతున్న కొండవెలగాడ గ్రామానికి చెందిన నీరజ ఇటీవల అరుణాచల ప్రదేశ్ లో జరిగిన యూత్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో 40కేజీ ల విభాగం లో కాంస్య పతకం సాధించింది. చెన్నై, తమిళనాడు లో జరిగిన ఖేలో ఇండియా యూత్ గేమ్స్ లో 40 కేజీల విభాగంలో కూడా కాంస్య పతకం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా నీరజను కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం.శశి భూషణ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయిదేవమణి అభినందించారు. భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం లో కోచ్ చల్లా రాము, కళాశాల ఎన్ సి సి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్య వేణి, ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

అందరి సహకారంతో నగరాభివృద్ధి

నూతన కమిషనర్ ఎంఎం నాయుడు

బాధ్యతలు స్వీకరిస్తున్న కమిషనర్ ఎంఎం నాయుడు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

అందరి సహకారంతో నగరాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నగరపాలక సంస్థ నూతన కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు పైడితల్లమ్మ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, కౌన్సిల్ సభ్యులు, నగరపాలక సంస్థ సిబ్బంది సమన్వయం తో నగరాభివృద్ధికి తన వంతు కషి చేస్తానని అన్నారు. గతంలో ఇక్కడ సేవలందించిన అనుభవంతో మరింత మెరుగైన పాలనను అందిస్తానన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, మేయర్ విజయలక్ష్మి సలహా సూచనలతో నగర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడంలో తన వంతు పాత్ర పోషిస్తానన్నారు. సచివాలయాల పనితీరును మరింతగా మెరుగుపరిచి ప్రజలకు సులభతరమైన సేవలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, మేయర్ విజయలక్ష్మి లను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ఆందోళనల మధ్య 'ఆడుదాం ఆంధ్ర'పోటీలు

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

ఆడుదాం ఆంధ్ర జిల్లా స్థాయి ఫైనల్ పోటీల్లో చివరి రోజు గొడవలు, ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఈ పోటీలకు సంబంధించి ప్రభుత్వం రోజుకొక జీవో ఇవ్వడం, నిర్దిష్టమైన విధి విధానాలు లేకపోవడం వలన క్రీడాకారులు, నిర్వాహకుల మధ్య ఉదయం నుంచి రాత్రి వరకు గొడవలు, ఘర్షణలు చోటు చేసుకున్నాయి. శుక్రవారం స్థానిక రాజీవ్ క్రీడా మైదానం, డిఎస్ఎ ఇండోర్ స్టేడియంలో ఫైనల్‌పోటీలు జరిగాయి. కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీల్లో వేరే ప్రాంతాల వారిని ఆడిస్తున్నారని ఆరోపిస్తూ పలువురు క్రీడాకారులు ఘర్షణకు దిగారు. చీపురుపల్లి,నెల్లిమర్ల,విజయనగరం,రాజాం జట్లు మధ్య సచివాలయం పరిధిలో క్రీడా జట్లు కాకుండా మండలం,నియోజవర్గం క్రీడాకారులు అందరూ కలిసి ఒక జట్టుగా ఆడడంతో గొడవ చోటు చేసుకుంది. చీపురుపల్లి క్రీడాకారులు మొదట సచివాలయం పరిధిలో విజేతగా నిలిచింది. అదే నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర పోటీల వరకు వెళ్తుందని చెప్పి ఇప్పుడెలా మారుస్తానని క్రీడాకారులు వాగ్వాదం చేశారు. చివరకు ఒక వ్యాయామ ఉపాధ్యాయుడిపై చీపురుపల్లి క్రీడాకారులు గొడవకు దిగడం జరిగింది. దీంతో రాజాం, చీపురుపల్లి జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ ను శనివారం నాటికి అధికారులు వాయిదా వేశారు. నిర్వాహకులపై క్రీడాకారులు తిరగబడడంతో తమకు రక్షణ కల్పించాలని వ్యాయామ ఉపాధ్యాయులు కోరుతున్నారు.

నిర్వాహకులతో గొడవ పడుతున్న క్రీడాకారులు

మహిళల ఖోఖో విజేత చీపురుపల్లి

ఉమెన్స్ కబడ్డీ విజేత నెల్లిమర్ల

మహిళల ఖోఖో ఫైనల్ పోటీలో చీపురుపల్లి జట్టు ప్రథమ స్థానంలో నిలవగా, గజపతినగరం, విజయనగరం జట్లు ద్వితీయ, తతీయ స్థానాల్లో నిలిచాయి. మహిళల కబడ్డీ విజేతగా నెల్లిమర్ల ప్రథమ స్థానంలో నిలవగా, చీపురుపల్లి జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. మిగిలిన క్రీడల ఫైనల్స్ శనివారం జరగనున్నాయి. పోటీలను సెట్విజ్ సిఇఒ రాంగోపాల్, జిల్లా క్రీడాధికారి అచ్యుతరావు పర్యవేక్షించారు. పోటీల నిర్వహణకు పలువురు కోచ్ లు, పిఇటిలు సహకారం అందించారు.

మంత్రి అప్పలరాజు నుంచి అవార్డు అందుకుంటున్న పశుసంవర్ధకశాఖ డిడి ఎవి రమణ

పశుసంవర్ధక శాఖకు రాష్ట్ర స్థాయి అవార్డు

ప్రజాశక్తి-విజయనగరం

పశువైద్యంలో ఉత్తమ సేవలందించినందుకు గాను విజయనగరంలోని పశుసంవర్ధక శాఖ డివిజన్‌కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి అవార్డు లభించింది. విజయవాడలో ఫిబ్రవరి 1న నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలో పశు వైద్య రంగంలో విశేష సేవలందించిన అధికారులు, ఇతరులకు ప్రశంసాపత్రాలు, అవార్డులు అందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమ అభివృద్ధి శాఖల మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చేతుల మీదుగా ఈ అవార్డును పశుసంవర్ధక శాఖ విజయనగరం డివిజన్ డిప్యూటీ డైరక్టర్ ఎవి రమణ అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని కూడా అందజేశారు. ఆ శాఖ డైరక్టర్ అమరేందర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు

మార్చి 5,6న ఎండబ్ల్యుఇయు జిల్లా మహాసభ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) 5వ జిల్లా మహాసభ మార్చి 5 ,6 తేదీల్లో విజయనగరంలో జరుగుతుందని ఆ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ. జగన్మోహన్‌రావు తెలిపారు. శుక్రవారం స్థానిక ఎల్ బిజి భవనం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి , ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలబడుతున్నారని కరోనాలో అది రుజువైందన్నారు. చప్పట్లు కొట్టారు, పువ్వులు జల్లారు, కార్మికుల కాళ్లు కడిగి ఆ నీళు నెత్తిన జల్లుకున్న పుణ్యమే అని ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి ప్రకటించారని, కానీ సమస్యలు మాత్రం పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లలో ద్వంద్వ యాజమాన్యాలు వద్దని పోరాటం చేశామని, 11వ పిఆర్‌సి లో జరిగిన అన్యాయాన్ని ఎదిరించామని, 3000 జీతం పెంచి , ఆరోగ్య భృతి 6వేలు తొలగిస్తామంటే 2022 జులై 11 నుంచి 15 వరకు సమ్మె చేసి నిలబెట్టుకున్నామని తెలిపారు. ఆ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం దశలు వారీ ఆందోళన చేసినా ప్రభుత్వం స్పందించకపోవడంతో 16 రోజుల సమ్మెతో ప్రభుత్వం స్పందించక తప్పలేదని అన్నారు. నీటి సరఫరా విభాగం లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ వాటర్ వర్క్స్ , పంపు హౌస్ కార్మికులు, క్లాస్ వాహన డ్రైవర్ల సమస్యలు పెండింగ్ లోనే ఉన్నాయని , వీటి పరిష్కారానికి మహాసభలో చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలను తీసుకుంటామని తెలిపారు. మహాసభల జయప్రదానికి కార్మికులు, ప్రజలు, ఉద్యోగులు, అధికారులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. సమావేశంలో సిఐటియు నగర కార్యదర్శి బి రమణ, మున్సిపల్ యూనియన్ నాయకులు భాస్కరరావు, కుమారి, రాఘవ, రజిని, మోహన్ పాల్గొన్నారు.

నూతన రాజకీయ సంస్కృతి కోసమే విరాళాల సేకరణ

విరివిగా విరాళాలిచ్చి సహకరించండి : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

రాష్ట్రంలో ప్రజలను మోసగించి, డబ్బులిచ్చి ఓట్లు వేయించుకొనేందుకు రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్న నేటి పరిస్థితుల్లో వాటికి భిన్నంగా సిపిఎం ప్రజల వద్దకే విరాళాల కోసం వెళ్లడం సాహసోపేతమైన చర్యని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రంలో నూతన రాజకీయ సంస్కృతిని ప్రవేశపెట్టేందుకే జోలిపట్టి వీధుల్లో తిరిగి ప్రజల నుంచి విరాళాలు వసూలు చేస్తున్నామని తెలిపారు. విజయనగరంలోని కలెక్టర్ కూడలి, కనపాక ప్రాంతంలో శుక్రవారం ఉదయం ఇంటింటికీ వెళ్లి సిపిఎం నాయకులు, కార్యకర్తలు విరాళాలు సేకరించారు. రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు జోలి పట్టి ప్రతి ఇంటికి, షాపునకు వెళ్లి విరాళాలు అభ్యర్థించడంతో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలు వ్యాపారంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయాన్ని ప్రజా సేవకు కేంద్రంగా మార్చాలనే ఈ ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. మిగతా రాజకీయ పార్టీలు మాదిరిగా కార్పొరేట్ల వద్ద, ఎన్నికల బాండ్ల రూపంలో నిధులు తీసుకోవడం లేదని, ప్రజల కోసం పనిచేస్తున్నాం కనుక వారి వద్దకే వెళ్లి విరాళాలు వసూలు చేస్తున్నామని తెలిపారు. పోరాటాలను బట్టి ఓట్లు వేయాలని అడుగుతామే తప్ప డబ్బులిచ్చి ఎన్నికల్లో గెలిచే సంస్కృతి తమ పార్టీకి లేదన్నారు. ప్రజలంతా ఆదరించి విరాళాలు ఇవ్వాలని కోరారు.

బడ్జెట్ సమావేశాలు ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికలుగా కాకుండా ప్రభుత్వ నిర్ణయాలకు ఆమోదం ముద్ర వేసే మూగజీవులుగా, ఎలాంటి అధికారాలూ లేని నిస్సత్తువ కలిగిన చెత్తబుట్టలుగా చేసేందుకు ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యేలకు, అసెంబ్లీకి పవర్ లేదని, ప్రధాని, ముఖ్యమంత్రి చేతుల్లో అధికారాలన్నీ కేంద్రీకృతం చేస్తున్నారని అన్నారు. ఫలితంగా ప్రజల్లో అసంతృప్తి, తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఒక్క రాయితీ కూడా ఇవ్వ ఇవ్వలేదన్నారు. ఈ నేపథ్యంలో అన్ని వర్గాలూ తమ సమస్యల పరిష్కారంపై ఆందోళనతో ఉన్నారని, ఈ ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం సమస్యల పరిష్కారంలో విఫలమైందని అన్నారు. కనీసం ఆఖరి నిముషంలోనైనా పోరాడి కొన్ని హామీలైనా తీసుకోవాలనే ఉద్దేశంతో ప్రజలంతా ఉన్నారని . తెలిపారు. ఇప్పుడు పరిష్కారం కాకపోతే మళ్లీ ఐదేళ్ల వరకు తమను ఎవరూ పట్టించుకోరని నిరాశతోనే ఆందోళనలోకి వస్తున్నారని అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా నిర్ణయాలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా స్వామ్య విలువల పునరుద్ధరణకు అసెంబ్లీలో గాని, పార్లమెంట్‌లో గాని వామపక్షాల ప్రతినిధులు ఉంటేనే నిండుదనం వస్తుందని, అందువల్ల ప్రజలు వామపక్షాలను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, నగర కార్యదర్శి రెడ్డి శంకరరావు, నాయకులు పి.రమణమ్మ, కె.సురేష్, ఎ.జగన్మోహన్, బి.రమణ, వి.లక్ష్మి, ఆర్.ఆనంద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జోలిపట్టి విరాళాలు అడుగుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

పాత పెన్షన్ పునరుద్ధించిన వారికే మా ఓటు

ఎపి సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పాత పెన్షన్ పునరుద్ధరించిన వారికే తమ ఓటు వేస్తామని ఎపి సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య అన్నారు. ఈనెల 4 విశాఖలో జరగనున్న సాగర సంగ్రామ దీక్షను విజయవంతం చేయాలని శుక్రవారం పలు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించి గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారంలో పాతపెన్షన్ విధానం పునరుద్ధరిస్తారని చెప్పి నేడు ఉద్యోగులను నట్టేట ముంచుతూ జిపిఎస్ విధానాన్ని తీసుకుని వచ్చారన్నారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి గురాన శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆదివారం విశాఖలో జరిగే సాగర సంగ్రామ దీక్షలో పెద్ద ఎత్తున సిపిఎస్ ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. ఎవరైతే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేస్తారో ఆ పార్టీకి మాత్రమే మద్దతుగా నిలబడి వారిని ఎన్నుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గొట్టాపు లక్ష్మణ రావు, వి.మురళి తదితరులు పాల్గొన్నారు.

అగ్నివీర్- వాయు నియామకాల నోటిఫికేషన్ విడుదల

6లోగా దరఖాస్తుకు అవకాశం

ప్రజాశక్తి-విజయనగరం కోట

భారతీయ వాయుసేనలో అగ్నివీర్- వాయు నియామకాలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల రిక్రూటింగ్ అధికారి కమాండింగ్ ఆఫీసర్, వింగ్ కమాండర్ గుర్‌ప్రీత్ అత్వాల్ తెలిపారు. అగ్నివీర్ నియామకాల కోసం ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు ఈనెల 6లోగా https://agnipathvayu.cdac.in వెబ్ సైట్‌లో తమ దరఖాస్తులను పంపించాలన్నారు.రిక్రూట్‌మెంట్ ఎంపిక పరీక్ష మార్చి 17 నుంచి జరుగుతుందని తెలిపారు. 2004 జనవరి 2 నుంచి 2007 జులై 2 మధ్య జన్మించిన వారు మాత్రమే దరఖాస్తు చేసేందుకు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులంతా అవివాహితులై వుండాలని తెలిపారు. సైన్స్ సబ్జెక్టులకు సంబంధించి అభ్యర్థులు ఇంటర్ మేథమేటిక్స్, ఫిజిక్స్, ఇంగ్లీషు సబ్జెక్టులుగా కనీసం 50శాతం మార్కులతో ఉత్తీర్ణులై వుండాలన్నారు. మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, కంప్యూటర్ సైన్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్ టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ తదితర డిప్లొమా కోర్సులను 50శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు కూడా దరఖాస్తు చేసేందుకు అర్హులని తెలిపారు అభ్యర్థులు రూ.550 తోపాటు జి.ఎస్.టి. ఛార్జీలు కూడా చెల్లించాల్సి వుంటుందన్నారు.

బీమా సౌకర్యం కల్పించాలని ధర్నా

బొబ్బిలి రూరల్: మధ్యాహ్న భోజన కార్మికులకు భీమా సౌకర్యం కల్పించి ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎంఆఇ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికి అమలు చేయడం లేదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. భీమా సౌకర్యం కల్పించి మెనూ చార్జీలకు రూ.20 ఇవ్వాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, గుర్తింపు కార్డులిచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్.గోపాలం, కార్మికులు పాల్గొన్నారు.

అవగాహనతోనే కుష్టు వ్యాధి నిర్మూలన

కొత్తవలస: అవగాహనతోనే కుష్టు వ్యాధి నిర్మూలన సాధ్యమవుతోందని వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ తెలిపారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా చిన్నిపేట పిహెచ్‌సి పరిధిలోని రామలింగాపురంలో కుష్టు వ్యాధి పై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైకోబాక్టీరియా లెప్రె వల్ల వస్తుందని, శరీరం పై రాగి రంగులో గాని, గోధుమ రంగులో గాని స్పర్శ లేని మచ్చలు ఉంటే కుష్టు వ్యాధిగా అనుమానించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్. మోహనరావు, హెచ్‌వి పద్మావతి, హెచ్‌ఎస్‌ఎమ్‌ఎల్‌హెచ్ పి. గీతిక, ఎఎన్. ఎమ్. వరలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఈశ్వరరావు, ఉపాధ్యాయులు, ఆశ వర్కర్స్ జ్యోతి, పాల్గొన్నారు.

బహిరంగ ధూమపానం నిషేధం: ఎస్‌పి

విజయనగరం కోట: రాష్ట్ర ప్రజారోగ్యశాఖ సిగరెట్టు, ఇతర పొగాకు ఉత్పత్తుల నిషేధ చట్టం అమలుపై పోలీసు అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించేందుకు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఒక్కరోజు శిక్షణ ఏర్పాటు చేశారు. సంబంధ్ హెల్త్ ఫౌండేషన్ (ఎస్‌హెచ్‌ఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్‌పి ఎం.దీపిక మాట్లాడారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం, ఆరోగ్యానికి హాని కలిగించే పొగాకు ఉత్పత్తులను వినియోగాన్ని ప్రభుత్వం నిషేధించిందని వాటిని నియంత్రించుటలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నామన్నారు. ఇకపై కాప్టా చట్టాన్ని అమలు చేసి బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసే వారిపైనా, స్కూల్స్/కాలేజీకి వంద అడుగుల విస్తీర్ణంలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో పొగాకు ఉత్పత్తులకు వ్యతిరేకంగా పోరాడతామని, కాప్టా చట్టాన్ని కఠినంగా అమలు చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశాఖ మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ చీఫ్ సర్జికల్ అంకాలజిస్ట్ కార్తీక్ చంద్ర వల్లం, డిఎంహెచ్ఓ ఎస్.భాస్కరరావు, సంబంధ్ హెల్త్ ఫౌండేషన్ ప్రాజెక్టు అధికారి ప్రమోద్ కుమార్ మాట్లాడారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమం

బొబ్బిలి: రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ అన్నారు. గొల్లపల్లి పదో వార్డులో శుక్రవారం పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలో వారి కార్యకర్తలకే సంక్షేమ పథకాలు ఇస్తే వైసిపి హయాంలో రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని చెప్పారు. అర్బన్ హెల్త్ సెంటర్‌ని సందర్శించి రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. సచివాలయాన్ని సందర్శించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్యోగులను సూచించారు. ఆయనతో వైసిపి నాయకులు బి.తిరుపతి, డి.అప్పారావు, దమ్ము అప్పలి, జనార్దనరావు, వజ్జ శంకరరావు, పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి

బొబ్బిలి: మున్సిపాలిటీ అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి కోరారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ ఉద్యోగులు, మెప్మా సిబ్బందితో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని సెక్షన్ ఉద్యోగులు సమన్వయంతో పని చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉద్యోగులకు పలు సూచనలు చేశారు.

కమిషనర్‌ను కలిసిన టిడిపి కౌన్సిలర్లు

మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మిని టిడిపి కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. టిడిపి వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని కమిషనర్‌ను మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గెంబలి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు రాంబార్కి శరత్, వి.హైమావతి కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కె.సత్యనారాయణ, బి.అప్పలు ఉన్నారు.

నైతికత, మానవ విలువలపై పరీక్ష

శృంగవరపుకోట: ఇంటర్మీడియట్ బోర్డ్ ఆదేశాల మేరకు ప్రథమ సంవత్సరం చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు నైతికత, మానవ విలువలు పై పరీక్ష నిర్వహించినట్లు ధర్మవరం హైస్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్ ప్రధానోపాధ్యాయులు బి ఉమామహేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న 13 మంది విద్యార్థినిలకు గాను 12 మంది విద్యార్థినిలు హాజరైనట్లు తెలిపారు. కళాశాల అధ్యాపకులు కే జయలక్ష్మి, పి శివాజీ, టి రాజేష్, మూర్తి, రహీం షేక్ లాల్, సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు యువత ఉపాధ్యక్షుడిగా మధుబాబు

గుర్ల: మండలంలోని జమ్ము గ్రామానికి చెందిన కరిమిసెట్టి మధు బాబు చీపురుపల్లి నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మధుబాబు శుక్రవారం చీపురుపల్లిలో టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి కిమిడి నాగార్జునను కలసి కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి విజయానికి తనవంతు కృషి చేస్తానన్నారు. మధుబాబుకు జిల్లా బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్నె సన్యాసి నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు చనమల్ల మహేశ్వర రావు, తిరుమలరాజు కిరణ్ కుమార్, ఐటిడిపి అధ్యక్షులు నాగులపల్లి నారాయణరావులు అభినందనలు తెలిపారు.

సిఐ రవికుమార్ బాధ్యతలు స్వీకరణ

భోగాపురం: భోగాపురం అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐగా ఏ రవికుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన విశాఖ రేంజ్‌లో విఆర్‌లో ఉంటూ బదిలీల్లో భాగంగా ఇక్కడికి వచ్చారు. భోగాపురం పోలీస్ స్టేషన్ అప్ గ్రేడ్ చేయడంతో ఇక్కడున్న స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా సిఐ వ్యవహరించనున్నారు. ఇప్పటివరకు సిఐగా ఉన్న బి వెంకటేశ్వరరావు పూసపాటిరేగ, డెంకాడ, నెల్లిమర్ల సర్కిల్‌కు సిఐగా వ్యవహరించనున్నారు.

ఐదో బెటాలియన్‌ను ఎడిజిపి సందర్శన

డెంకాడ: స్థానిక ఐదో బెటాలియన్‌ను రాష్ట్ర అదనపు డిజిపి అతుల్ సింగ్ శుక్రవారం సందర్శించారు. బెటాలియన్‌లో ఉన్న యూనిట్ గెస్ట్ హౌస్, ఇంగ్లీష్ మీడియం స్కూల్ గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శించిన సైన్స్, మ్యాథ్స్ ప్రాజెక్టులను తిలకించి అభినందించారు. అనంతరం యూనిట్ హాస్పిటల్, సిసి స్టోర్, యూనిట్ క్యాంటీన్ పరిశీలించారు. పోలీసు దర్బార్ నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ రాహుల్ దేవ్‌శర్మ, అదనపు కమాండెంట్ సిహెచ్‌వి పద్మనాభరాజు, అసిస్టెంట్ కమాండెంట్ డాక్టర్ మురళీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోచింగ్ సెంటర్లను ప్రభుత్వమే నడపాలి

విజయనగరం టౌన్: బిసి, ఎస్‌సి, ఎస్‌టి కార్పొరేషన్ల ద్వారా కోచింగ్ సెంటర్లను ప్రభుత్వమే నిర్వహించాలని జాతీయ బిసి సంక్షేమ సేవాసంఘం అధ్యక్షుడు గదుల వెంకటరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో ఆయా తరగతుల పిల్లలు ఆర్థికంగా వెనుకబాటు కారణంగా ప్రైవేటు ఇనిస్టిట్యూట్లలో ప్రభుత్వ ఉద్యోగాలకు శిక్షణ తీసుకోవడం కష్టం అవుతుందన్నారు. చాలామంది తల్లిదండ్రులు ఫీజులు చెల్లించలేక తమ పిల్లలను కూలి పనులకు పంపుతున్నారని తెలిపారు. విద్యార్థులకు ఉద్యోగాలు దక్కాలంటే విద్యా నైపుణ్యం అవసరమని, అందువలన ప్రభుత్వం విద్యార్థులకు కావలసిన స్టడీ మెటీరియల్‌తో పాటు నైపుణ్యం కలిగిన అధ్యాపకులతో శిక్షణ కేంద్రాలను ప్రభుత్వ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బోర్ర ఆదినారాయణ, పి.శ్రీనివాసరావు, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఐదు కేజీల గంజాయి పట్టివేత

శృంగవరపుకోట: మండలంలోని బొడ్డవర చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఐదు కేజీల గంజాయి పట్టుబడిందని ఎస్ఐ సిహెచ్ గంగరాజు శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం అరకు నుంచి ఎస్‌కోట వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న మహారాష్ట్రకు చెందిన భీమ్ నగర్‌కు చెందిన షేక్ ముస్తాక్, రాహుల్ గైక్వాడ్ అనే వ్యక్తులు పోలీసులను చూసి కంగారు పడటంతో అనుమానం వచ్చిన పోలీసులు ఇరువురిని పట్టుబడి తనిఖీలు నిర్వహించగా వారి వద్ద నుండి ఐదు కేజీల గంజాయి లభ్యమయిందన్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని ఇరువురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని చెప్పారు.

మహిళలను రుణ విముక్తులు చేశాం

ప్రజాశక్తి- మెంటాడ

ఆసరా కార్యక్రమం ద్వారా పొదుపు మహిళలను రుణం విముక్తులను చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర వెల్లడించారు. శుక్రవారం కైలాం గ్రామంలో ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు అధ్యక్షతన జరిగిన ఆసరా కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కులమత తారతమ్యం లేకుండా సంక్షేమ పథకాలు అందించడంలో దేశంలోనే సిఎం జగన్ మోహన్ రెడ్డి ముందున్నారని కొనియాడారు. రానున్న ఎన్నికలలో వైసిపి ప్రభుత్వం విజయం సాధిస్తుందని పలు నేషనల్ సర్వే సంస్థలు చెబుతున్నాయన్నారు. చంద్రబాబు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. మండలంలో నాలుగు విడతల్లో 16కోట్ల రూపాయల వరకు మహిళలు ఖాతాల్లో జమ చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు సారిక ఈశ్వరరావు, పొట్టంగి దుర్గ, లెంక రత్నాకర్ నాయుడు, మండల వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు లచ్చిరెడ్డి అప్పలనాయుడు, మండల సచివాలయ కన్వీనర్ కనిమెరక త్రినాధరావు, నియోజకవర్గ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కాపారపు పైడిపునాయుడు, మండల సర్పంచ్ సంఘం అధ్యక్షుడు రేగిడి రాంబాబు, పార్టీ నేతలు దాట్ల హనుమంతురాజు, రెడ్డి రాజప్పలనాయుడు, పొడిని రెడ్డి అప్పలనాయుడు, పలు గ్రామాల సర్పంచ్‌లు, అదికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజాం: చెక్కును అందిస్తున్న జెడ్‌పి చైర్మన్, ఎమ్‌పి, తలే రాజేష్

రాజాం: మండలంలోని అంతాకపల్లిలో శుక్రవారం ఆసరా నాలుగో విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్‌పి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, వైసిపి నియోజకవర్గ ఇంఛార్జి తలే రాజేష్ పాల్గొని మహిళలకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి నాయకులు ఎన్నికల సమయంలోనే గ్రామాల్లో కనిపిస్తారని వారి మాటలు నమ్మాల్సిన పనిలేదన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి వైసిపికి పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సులోచన, రాజాం వైసిపి కన్వీనర్ పాలవలస శ్రీను, ఎంపిడిఒ శంకరరావు, మెప్మా పీడీ సుధాకర్‌రావు, అంతాకపల్లి సర్పంచ్ చిన్నారావు, అధికారులు, పాల్గొన్నారు.

ఆసరాతో జీవనో పాదులు మెరుగు: ఎమ్‌పి

రామభద్రపురం: ఆసరా నిధులతో మహిళలు జీవానోపాదులు మెరుగు పరచుకోవాలని ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే శంబంగి చిన అప్పలనాయుడు అన్నారు. ఆసరా నాలుగో విడత నిదులు పంపిణీకి మండల పరిషత్ కార్యాలయాల సముదాయం వద్ద శుక్రవారం ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించిన సంబరాల్లో వారు పాల్గొని ప్రసంగించారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని కొనియాడారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వైసిపి ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత నిస్తుందన్నారు. మరో రెండు నెలల్లో జరుగునున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. అనంతరం సుమారు రూ.5.3 కోట్ల నమూనా చెక్కును సంఘ నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి అప్పికొండ సరస్వతి, వైసిపి మండల అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మం నాయుడు, తహశీల్దార్ సులోచనారాణి, డిఆర్‌డిఎ ఎపిడి సావిత్రి, ఎపిఎం రత్నాకర్, సిసిలు బాలకృష్ణ, ఈశ్వరరావు పాల్గొన్నారు.

జామి: రాష్ట్రంలో పేదల పక్షాన నిలబడిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. శుక్రవారం కుమరాం గ్రామంలో వై ఎస్‌ఆర్ ఆసరా నాలుగో విడత పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ తిరిగి వైసిపి ప్రభుత్వం వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, అందరికీ మంచి జరుగుతుందని అన్నారు. మహిళల చేతికిచ్చే ప్రతి రూపాయి సద్వినియోగం అవుతుందని గట్టిగా నమ్మే నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అన్నారు. ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి వైపు తీసుకువెళుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ డైరక్టర్ సిహెచ్ సత్యారావు, డిసిసిబి డైరక్టర్ పాండ్రంకి సంజీవి, ఏఎమ్‌సి చైర్మన్ ముత్యాలనాయుడు, ఎంపిపి సబ్బవరపు అరుణ, జెడ్‌పిటిసి గొర్లె సరయు, వైస్ ఎంపిపిలు వై.విజయలక్ష్మి, గేదెల వెంకటరావు, స్థానిక సర్పంచ్ పిన్నింటి ఆదిలక్ష్మి, ఎంపిటిసి కంది పద్మావతి, వైసిపి మండల అధ్యక్షులు గొర్లె రవికుమార్, అధికారులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర



మెంటాడ: ఆసరా సభలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం రాజన్నదొర

వైసిపితోనే అభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- డెంకాడ

వైసిపితోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతోందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. మండలంలోని మోపాడలో రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ.12లక్షల నాబార్డ్ నిధులతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని శుక్రవారం ప్రారంభించారు. చింతలవలసలో రూ. 43.60 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా నూతనంగా నిర్మాణం చేసిన వాటర్ ట్యాంక్ ద్వారా ఇంటింటి కుళాయిలను ప్రారంభించారు. సింగవరం రూ.43.60లక్షల నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బంటుపల్లి వాసుదేవరావు, జెడ్‌పిటిపి బడ్డుకొండ లక్ష్మీ, వైస్ ఎంపిపి పిన్నింటి తమ్మినాయుడు, ఎఎంసి చైర్‌పర్సన్ చిక్కాల అరుణ కుమారి, నగర పంచాయతీ పార్టీ ప్రెసిడెంట్ చిక్కాల సాంబ, జేసియస్ కన్వీనర్లు, రాష్ట్ర డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు

బొబ్బిలి: మండలంలోని కృష్ణాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, సిసి రోడ్లను ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులకు మంచి చేయాలన్న సదుద్దేశంతో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను అందజేయడంతో పాటు పంటకు అవసరమైన మందులను పంట కోత అనంతరం గిట్టుబాటు ధరను కల్పిస్తూ ధాన్యం సేకరణను చేపట్టిందన్నారు. ఒకప్పుడు రైతులు తమకు విత్తనాలు కావాలంటే రోజుల తరబడి మండల కేంద్రాల వద్ద నిరీక్షించే పరిస్థితి ఉండేదని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటికి స్వస్తి పలికామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్ష్మీ, వేణుగోపాలనాయుడు, జెడ్‌పిటిసి సంకిలి శాంతకుమారి, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, సర్పంచ్ గంట సింహాచలం, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు..



సచివాలయ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ

శిబిరం వద్ద నిరసన తెలుపుతున్న మిమ్స్ ఉద్యోగులు, యూనియన్ నాయకులు

ఉద్యోగులను విధుల్లోకి తీసుకోండి..

ప్రజాశక్తి - నెల్లిమర్ల

మిమ్స్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని మిమ్స్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు టివి రమణ డిమాండ్ చేశారు. స్థానిక ఆర్‌ఒబి వద్ద మిమ్స్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక ధర్నా రెండో రోజు శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా టివి రమణ మాట్లాడుతూ మిమ్స్ ఉద్యోగులకు 2020 అక్టోబర్ నుంచి బకాయి ఉన్న 7 డిఎలను వెంటనే చెల్లించాలని, సస్పెండ్ చేసిన ఉద్యోగులు ఇద్దరినీ బేషరతుగా వీధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమంగా బదిలీ చేసిన ఉద్యోగులకు మిమ్స్‌లోనే డ్యూటీలు ఇవ్వాలని, రెండు సంవత్సరాలు సర్వీసు దాటిన కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఉద్యోగులపై వేధింపులు, కక్షసాధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం పంతాలకు పోకుండా వెంటనే కమిటీతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేసి ఉద్యోగులందరూ విధులకు హాజరయ్యే టట్టు చూడాలని కోరారు. సమస్యలు పరిష్కారం చేయకుండా మొండికేస్తే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు కిల్లంపల్లి రామారావు, మిమ్స్ ఉద్యోగులు మిరప నారాయణరావు, వి.ఆదినారాయణ, రామకృష్ణ, కామునాయుడు, నర్సింగరావు, రమణ, వరలక్ష్మి, గౌరి, భవాని పాల్గొన్నారు.

8న చలో విజయవాడ

ప్రజాశక్తి- బొబ్బిలి

ఈ నెల 8న ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆశా కార్యకర్తలు శుక్రవారం స్థానిక సిహెచ్‌సి వైద్యులు సంతోష్ కుమారికి వినతి పత్రాన్ని అందించారు. పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్‌ను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని ఇతర సౌకర్యాలు కల్పించాలని ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లంక శాంతమ్మ తెలిపారు. కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్, వేతనంతో కూడిన మెటర్నటీ లీవ్, అమలు చేయాలని సంబంధం లేని పనులు చేయించరాదని, నాణ్యమైన సెల్ ఫోన్లు ఇవ్వాలని, రూ.10 లక్షల గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలని 62 సంవత్సరాల రిటైర్మెంట్ జీఓని వర్తింపజేయాలని కోరుతూ ఈ చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శాంతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు సంతోషికుమారికి వినతినిస్తున్న ఆశా కార్యకర్తలు

ఎండిఎం కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - పూసపాటిరేగ

మద్యాహ్న భోజన కార్మికులు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సిఐటియు అధ్వర్యంలో స్థానిక ఎంఆర్‌సి కార్యాలయం ముందు దర్నా చేశారు. అనంతరం ఎంఇఒ రాజ్‌కుమార్‌కు వినతి అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బచ్చల సూర్యనారాయణ మాట్లాడుతూ మంచి లక్ష్యాలతో ప్రారంభించిన ఈ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యాలకు విరుద్ధంగా నీరుగారుస్తున్నాయన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు పాదయాత్ర సందర్భంగా తాము అధికారంలోకి వస్తే రూ.10 వేలు వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని ఆ హామీని అమలు చెయ్యాలని, ప్రతి నెలా 5వ తేది లోపు వేతనాలు, బిల్లులు ఇవ్వాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చెయ్యాలని, మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు రూ.20లకు పెంచాలని డిమాండ్ చేశారు. 2 నెలలకు ఒకసారి వర్కర్లతో ఎంఇఒలు సమావేశాలు పెట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సిహెచ్ సత్యవతి, కొండమ్మ, మంగమ్మ, నాగమణి, కె. సరస్వతి, ఎ. రమణమ్మ, టి లక్ష్మి, రామగున్న పాల్గొన్నారు.

రామభద్రపురం: మధ్యాహ్న భోజన పథకం నిర్వాహక కార్మికులకు వేతనాలు పెంచాలని కోరుతూ ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక ఎంఇఒ తిరుమల ప్రసాద్‌కు శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బలస శ్రీనివాస రావు మాట్లాడుతూ చాలీ చాలని వేత నాలతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం నెలకు 3వేలు మాత్రమే ఇస్తున్నారని దీంతో ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

దత్తిరాజేరు: సమస్యలను పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు ఎంఇఒకు వినతిని అందించారు. ఈ నెల 5న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు తామంతా వెళ్తున్నామని తెలియజేశారు. గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పూసపాటిరేగ: నిరసన తెలుపుతున్న కార్మికులు

రిజిస్ట్రేషన్లు వేగవంతం కావాలి

ప్రజాశక్తి-విజయనగరం

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు రిజిస్ట్రేషన్లు వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. మండలాల వారీగా ప్రతి సచివాలయం లో ఈ ప్రక్రియ జరగాలన్నారు. జిల్లో 60 వేల రిజిస్ట్రేషన్లు జరగాల్సి ఉందని, 31 వేలు డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్‌కు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ నెల 10 లోపల రిజిస్ట్రేషన్లన్నీ పూర్తి కావాలన్నారు. శుక్రవారం ఆర్‌డిఒలు, మున్సిపల్ కమిషనర్లు, తహాశీల్దార్లు, ఎంపిడిఒలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో 48 వేల ప్లాట్లకు మాపింగ్ జరిగిందని, ఇంకను 10 వేల ప్లాట్లకు మాపింగ్ జరగవలసి ఉందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి లో సాంకేతిక పరమైన సమస్యలను పరిష్కరించారని, జిల్లా స్థాయి లో సాంకేతిక సమస్యల కోసం ఇడిఎం ను సంప్రదించాలని తెలిపారు. సిద్ధంగా ఉన్న డాక్యుమెంట్లను రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్లు పూర్తి కావాలని తెలిపారు. ఎన్నికల విధులలో ఉన్నవారు నిబంధనలు తప్పక పాటించాలని కలెక్టర్ స్పష్టం చేసారు. ఓటర్ల సవరణ కోసం వచ్చే దరఖాస్తులను గడువు లోగా పరిష్కరించాలని తెలిపారు. ఫారం8 లో అందిన దరఖాస్తులను షిఫ్టింగ్, కరెక్షన్ కోసం స్వయంగా ఇఆర్‌ఒ లే చేయవచ్చున్నారు. సమావేశంలో డిఆర్‌ఒ అనిత, సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, ఎన్నికల నోడల్ అధికారులు, ఇఆర్‌ఒలు పాల్గొన్నారు.

53 మంది రక్తదానం

డెంకాడ: మండలంలోని గుణుపూరుపేటలో అత్యవసరంగా శుక్రవారం విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. జిల్లాలో రక్తం నిల్వలు కొరత, తలసేమియా పిల్లలు, గర్భిణులకు రక్తం కొరత ఉన్నట్లు గుర్తించి ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ ఇల్తామాష్ తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చునన్నారు. శిబిరంలో 53 మంది యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో యూత్ ఫౌండేషన్ సభ్యుడు రఘు, అశోక్, సాయి, రాయల్ క్యాబ్స్ శరత్, రాము, విజయ్, కళ్యాణ్, విజయ బ్యాంక్ మేనేజర్ పుణ్యమంతుల శివ తదితరులు పాల్గొన్నారు.

'బలవంతంగా కండువాలు వేశారు'

ప్రజాశక్తి- మెరక ముడిదాం

'మా నాన్నకి ఒంట్లో బాగోలేదని హాస్పిటల్‌కు వెళితే పని ఉందిరా అని తీసుకు వెళ్లి మాకు టిడిపి కండువాలు కప్పారు' అని పులిగుమ్మి గ్రామానికి చెందిన రామవరపు శ్రీరామ్, బూర్లె అప్పల నాయుడు, రామవరపు కనకయ్య తెలిపారు. మండలంలోని పులిగుమ్మి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు కొంతమంది మండల కేంద్రంలో టిడిపి మండల అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు ఆధ్వర్యంలో టిడిపి నియోజెకవర్గం ఇంచార్జి కిమిడి నాగార్జున సమక్షంలో ఇటీవల టిడిపిలో చేరారు. గురువారం టిడిపిలో చేరిన వారు శుక్రవారం సోమలింగాపురం గ్రామంలో, మాజీ డిసిఎంఎస్ చైర్మన్, వైసిపి నాయకులు సిరువూరు వెంకట రమణరాజు, మాజీ ఎంపిపి వైసిపి నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, మండల వైసిపి అధ్యక్షులు కోట్ల వెంకటరావు, వైస్ ఎంపిపి తలచుట్ల హరి, పులిగుమ్మి సర్పంచ్ భర్త తలచుట్ల ఈశ్వరరావు సమక్షంలో మాట్లాడుతూ తాము వేరే పని మీద మెరకముడిదాం వెళితే మొదటి నుండి వైసిపిలో ఉన్న తమని పని ఉందిరా అని తీసుకు వెళ్లి టిడిపి కండువాలు కప్పారని చెప్పారు. తాము మొదటి నుంచీ వైసిపిలోనే ఉన్నామని చెప్పారు. వైసిపి నాయకులు మాట్లాడుతూ మండలంలో వైసిపికి చెందిన నాయకులు గాని, కార్యకర్తలు గాని ఇంత వరకు ఎవరు పార్టీ మార లేదన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ కె. శివరామకృష్ణ ప్రసాద్, జిల్లా రైస్ మిలర్ల సంఘం అధ్యక్షులు బూర్లె నరేష్ కుమార్, లెంక భాస్కరరావు, పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్తు నాశనం

ప్రజాశక్తి-విజయనగరం కోట

రాష్ట్రంలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించకుండా వారి బంగారు భవిష్యత్తును వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాశనం చేసారని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి అదితి గజపతిరాజు అన్నారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నగరంలోని 41, 32 డివిజన్ కంటోన్మెంట్, అంబేద్కర్ కాలనీ, రెల్లివీధి, ముచ్చెరువు గట్టు, తోటపాలెం, బియ్యాలపేటలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాపాడాలంటే టిడిపి - జనసేన ప్రభుత్వం ఏర్పడాలని, అందుకు ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. చంద్రబాబు పాలనలో సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకువెళ్లారని, మహిళలకు డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేయించి వారు స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించారని గుర్తు చేశారు. ప్రస్తుత వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, విజయనగరం మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలినాయుడు, రాష్ట్ర బిసి నాయకులు వేచలపు శ్రీనివాసరావు, బియ్యాలపేట సర్పంచ్ అబద్ధం, ఉప సర్పంచ్ నారంశెట్టి ఈశ్వరరావు, జనసేన నాయకులు బొబ్బాది చంద్ర, కార్యాలయ కార్యదర్శి రాజేష్ బాబు, గొండేల ప్రకాష్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్డుల్లో పర్యటిస్తున్న అధితిగజపతిరాజు, తదితరులు

3, 4 తేదీల్లో మంత్రి బొత్స పర్యటన

ప్రజాశక్తి-విజయనగరం

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఈనెల 3, 4 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నారు. వైఎస్‌ఆర్ఆసరా 4వ విడత సంబరాల్లో పాల్గొనడంతోపాటు చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. 3న ఉదయం 10 గంటలకు గరివిడి ఫుట్ బాల్ మైదానంలో వైఎస్ఆర్ ఆసరా సంబరాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.15 గంటలకు గెడ్డపువలసలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 4 గంటలకు కొండదాడిలో గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ భవనాలను ప్రారంభిస్తారు. సాయంత్రానికి విజయనగరంలోని తన నివాసానికి చేరుకుంటారు. 4న ఆదివారం ఉదయం 10.30 గంటల నుండి మెరకముడిదాం మండలం గర్భాంలో జరిగే ఆసరా సంబరాల్లో పాల్గొంటారు. 2.30 గంటలకు చీపురుపల్లిలో పాలిటెక్నిక్ కళాశాల నూతన భవనాలను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 3.15 గంటలకు పేరిపిలో గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్ నెస్ కేంద్ర భవనాలను ప్రారంభిస్తారు. సాయంత్రం 5 గంటలకు బయలుదేరి విశాఖ మీదుగా రాత్రికి విజయవాడ చేరుకుంటారు.

నేడు టిడిపి బైక్ ర్యాలీ

ప్రజాశక్తి- వేపాడ

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ ఆధ్వర్యంలో శనివారం మండలంలో జరిగే టిడిపి బైక్ ర్యాలీను విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షులు గొంప వెంకటరావు శుక్రవారం కోరారు. బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం వ్యాప్తంగా పర్యటిస్తున్న గొంప కృష్ణ బైక్ ర్యాలీ వేపాడ వస్తున్నందున ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలన్నారు.

మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కేశవరావు

చిత్తడి నేలలను కాపాడుకోవాలి

ప్రజాశక్తి- శృంగవరపుకోట

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చిత్తడి నేలలు ముఖ్యంగా నది పరివాహక ప్రదేశాలు, సముద్ర తీర ప్రాంతాలకు సమీపంగా ఉంటాయని, ఇవి నదుల గుండా వచ్చే కాలుష్య కారక పదార్థాలను తమలో ఇముడ్చుకొని పర్యావరణానికి హాని కలిగించకుండా చేస్తాయన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి ఈరన్న, వలి ఖాన్ మాట్లాడుతూ సముద్రపు భారీ అలలు నుండి సునామిల నుండి తీర ప్రాంతాలను చిత్తడి నేలలు రక్షిస్తాయన్నారు. అరుదైన మొక్కలకు, పక్షులకు, జంతువులకు, చేపలు గుడ్లు పెట్టడానికి ఈ చిత్తడి నేలలు చాలా అనుకూలంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కె వాసుదేవరావు, ఆర్ శ్రీలక్ష్మి, జి సురేష్, డి. లక్ష్మణ్ విద్యార్థులు పాల్గొన్నారు.